

నవతెలంగాణ 1
కరీంనగర్
గురువారం 23 ఫిబ్రవరి 2023

సిరిసిల్ల జిల్లా టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్‌గా బూర ఉమా రమేష్



నవతెలంగాణ - వేములవాడ : రాజన్నసిరిసిల్ల జిల్లా టగ్ ఆఫ్ వార్ అసిసోయేషన్ చీఫ్ పాట్రన్‌గా వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ ఎన్నికైనట్టుగా టగ్ ఆఫ్ వార్ నేషనల్ ఎలక్షన్ కమిషన్ మెంబర్ ఆయుబ్‌ఖాన్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బ్రహ్మానందం తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా టగ్ ఆఫ్ వార్ ఎలక్షన్స్‌లో ప్రెసిడెంట్‌గా యువ ఫౌండేషన్ గొడిసెల రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్లుగా గుండెలి పరుశురాం, గడప లక్ష్మణరావు. జనరల్ సెక్రెటరీగా గొట్టే శివకృష్ణ, జాయింట్ సెక్రటరీగా బొడ్డు భాను ప్రసాద్, ట్రెజరర్ గా నూనె తిరుపతి అసోసియేషన్ మెంబర్స్‌గా జాహ్నవి, లకావత్ విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

హాత్ సే హాత్..

హాత్ సే హాత్.. అంటూ పార్టీ శ్రేణులను ఏకం చేసేందుకు కాంగ్రెస్ జోడో యాత్ర మార్చి మొదటి వారంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సాగనుంది. ఈ మేరకు నేడో, రేపో ఆ యాత్ర షెడ్యూల్ ప్రకటించబోతుండగా.. ఆ యాత్రను వచ్చే ఎన్నికల కోసం ఉపయోగించుకునే దిశగా జిల్లా నేతలు ఏర్పాట్లలలో మునిగిపోయారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి ఉన్న చరీష్మా.. యువతలో ఆయనకున్న ఫాలోయింగ్‌ను మరింత బలపరిచేందుకు ఇక్కడి నేతలు జన సమీకరణ, ఇతర ఏర్పాట్లపై తర్జనభర్జన పడుతున్నారు. మార్చి 1 నుంచి 7వ తేదీ వరకు సాగే ఈ యాత్రతో పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తుందా?లేదా? అనేది అనంతర పరిణామాలే చెప్పనున్నాయి.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పూర్వ వైభవం కోసం మార్చి మొదటి వారంలో కాంగ్రెస్ జోడో యాత్ర

- రెండు రోజుల్లో షెడ్యూల్ ప్రకటించనున్న పార్టీ నాయకత్వం
- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూట్‌మ్యాప్‌కు రంగం సిద్ధం
- రోజుకు 12కిలోమీటర్లు.. కార్నర్ సమావేశాల్లో రేవంత్ ప్రసంగానికి ఏర్పాట్లు
- ఎన్నికల యాత్రగా మలుచుకునే పనిలో ఆశావాహులు
- పార్టీ సీనియర్లు సహా పార్టీ కేడర్‌లో ఐక్యతారాగం
- జన సమీకరణ, ఏర్పాట్లపై తర్జనభర్జన..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను ఒక్క మంథని నుంచే కాంగ్రెస్ నుంచి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మిగతా అన్ని స్థానాల్లోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీగా జగిత్యాల మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత టీ.జీవన్‌రెడ్డి శాసనమండలికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు తప్ప ఏ ఒక్కరూ అటు అసెంబ్లీకిగానీ, ఇటు పార్లమెంట్‌కుగానీ కాంగ్రెస్ నుంచి లేరు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండేవది. కరీంనగర్ ఎంపీగా పొన్నం ప్రభాకర్, మంత్రులుగా శ్రీధర్‌బాబు, జీవన్‌రెడ్డి సహా స్థానిక సంస్థల్లోనూ ఆ పార్టీ నేతల హవా సాగింది. రాష్ట్రం ఏర్పడటం.. టీఆర్ఎస్ రెండుపర్యాయాలు అధికారంలోకి రావడంతో ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ కోట బీటలు వారి ఎవరిదారి వారిదే అన్న చందంగా మారింది.

రోజుకు 12కిలోమీటర్లు...

కాంగ్రెస్ జోడో యాత్ర మార్చి మొదటి వారంలో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో అడుగుపెట్టనుంది. మొదట హుజరాబాద్ నియోజకవర్గం నుండి ప్రారంభమై అటు హుస్నాబాబాద్, మానకొండూర్, సిరిసిల్ల, వేములవాడ, కరీంనగర్, చొప్పదండి మీదుగా కొనసాగే అవకాశం ఉంది.

ఇందుకు సంబంధించి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నేతత్వంలోని కరీంనగర్ పార్లమెంటు సెగ్మెంట్‌లోని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి రెండు రోజుల క్రితం పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పాదయాత్ర ఒక రోజులో ఒక నియోజకవర్గంలో ఎన్ని కిలోమీటర్లు నడవవలసి ఉంటుంది? ఇందుకు సంబంధించి ప్రజలకు ముందస్తుగా తెలియజేయవలసిన సమాచారం, ప్రసార మాధ్యమాల ద్వారా నిర్వహించవలసిన ప్రచారం, పార్లమెంట్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వం నెరవేర్చని హామీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టేందుకు అవసరమైన ప్రణాళికను చర్చించారు. ముఖ్యంగా రోజుకు 12 కిలోమీటర్ల చొప్పున కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలను కవర్ చేసేలా యాత్ర సాగుతుందని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఈ క్రమంలో నేడో, రేపో ఆ పార్టీ జిల్లా నాయకత్వం యాత్రకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించనుంది.

కొరవడిన సమన్వయం.....

ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీసీసీగా ఉన్నప్పుడు పార్టీ కార్యాలయం కాంగ్రెస్ శ్రేణులతో కళకళలాడేది. ఎప్పుడైతే జిల్లాల విభజన అయిందో.. అప్పటి నుంచి ఎవరిదారి వారిదే అన్న చందంగా పార్టీ శ్రేణులు జిల్లాలవారీగా విడిపోయాయి. దీంతో ఏ ఒక్క జిల్లాకూ ఫలానా సీనియర్ నేత సమన్వయం చేస్తారు? అన్న స్పష్టత కరువైంది. జగిత్యాల జిల్లాకు జీవన్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లాకు శ్రీధర్‌బాబు, కరీంనగర్ జిల్లాకు పొన్నం ప్రభాకర్ పెద్దదిక్కుగా ప్రస్తుతం కనిపిస్తున్నారు. ఇక రాజన్నసిరిసిల్ల జిల్లాలోనైతే కనీస సీనియర్ నేతలు ఎవరూ లేకపోవడం గమనార్హం. ఇప్పుడు ఈ ముగ్గురు నేతల మధ్య సఖ్యత, ఐక్యత నెలకొల్పేందుకు రెండు రోజుల క్రితం ఏఐసీసీ కో ఆప్షన్ సభ్యుల జాబితాలో వీరికి అవకాశం కల్పించింది. ఏఐసీసీ కో ఆప్షన్ సభ్యులుగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, రామగుండంకు చెందిన అరకాల వేణుగోపాల్‌కు చోటు దక్కింది. రాజన్నసిరిసిల్ల జిల్లా నుంచి ఎవరికీ చోటు దక్కలేదు. ఏఐసీసీ సభ్యులుగా ఎన్నికైన వీరు గతంలో పీసీసీలో వివిధ పదవులు అలంకరించిన వారే. కాంగ్రెస్‌లో ఉమ్మడి జిల్లా నేతల్లో గ్రూప్ తగాదాలు ఎక్కువే. ఇప్పుడు ఏఐసీసీలో చోటు లభించిన ఈ నేతలు కలిసి ఐక్యతారాగం వినిపిస్తారా? లేదంటే ఎప్పటిలాగే వ్యవహరిస్తారో చూడాల్సిందే.

నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - వెల్గటూర్ : రాంనూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పొరండ్ల లత రామయ్య ద్వితీయ పుత్రిక రమ్య వివాహానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను వారు కలవగా మీకు నేను ఉన్నానాని రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మెన్ పత్తిపాక వెంకటేష్ ఎంపీపీ కునమల్ల లక్ష్మి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంచందర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, వార్డు మెంబర్ వినోద్, సతీష్ పాల్గొన్నారు.

మేస్త్రీ సంఘానికి ఆర్థిక సహాయం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పత్తిపాక వెంకటేష్ వెల్గటూర్ మేస్త్రీ సంఘానికి రూ.3వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనపర్తి సుధాకర్ రావు మేస్త్రి సంఘం ఉమ్మడి మండల అధ్యక్షులు గంగారాం, రాములు శ్రీనివాస్, చంద్రయ్య పాల్గొన్నారు.

ఎస్‌యూలో శాతవాహన ఆరోహణ-2023



నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్‌లోని శాతవాహన విశ్వ విద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో శాతవాహన ఆరోహణ 2023 నిర్వహించారు. కార్యక్రమానికి హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డాక్టర్ ఈ.మనోహర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీబీఏ, ఎంబీఏ విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలుగా నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఉప కులపతి మల్లేష్ మాట్లాడుతూ..విద్యార్థులకు చదువు దశ నుంచే పోటీ తత్వం, వివిధ అంశాలపై అవగాహన అవసరమన్నారు. అనంతరం రామగుండం ఎన్టీపీసీ, హెడ్ హెచ్‌ఆర్ జయ్ కుమార్ సిగ్దర్, ప్రిన్సిపల్ డాక్టర్ డి.హరి కాంత్, ప్రొఫెసర్ భరత్ లు మాట్లాడుతూ..భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా నిర్వహించాలని, దీని ద్వారా విద్యార్థులకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

మార్చి 2 నుంచి పుస్తక ప్రదర్శన : కలెక్టర్



నవతెలంగాణ-కరీంనగర్ : కరీంనగర్ పట్టణంలోని జ్యోతిబా పూలే పార్కులో మార్చి 2 నుంచి 8వ తేదీ వరకు పుస్తక ప్రదర్శన ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పుస్తక మహోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 2 నుంచి 8వ తేదీ వరకు కరీంనగర్ పట్టణంలోని జ్యోతిరావు పూలే పార్కులో పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుస్తక ప్రదర్శనతో పాటు ఏడు రోజుల పాటు మహిళా దినోత్సవ వేడుకలు, పిల్లల్లో సృజనాత్మకత కల్పించే కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వత్సల్, టోప్పో, తెలంగాణ బుక్ ట్రస్ట్ కార్యదర్శి కోయ చంద్రమోహన్, రచయితలు బసవేశ్వర్, యామిని పురుషోత్తం, సతీష్ పాల్గొన్నారు.

వృద్ధురాలిపై కుక్కల దాడి


నవతెలంగాణ - సైదాపూర్ : మండలంలోని జాగిరి పల్లె గ్రామానికి చెందిన వృద్ధురాలిపై బుధవారం వీధి కుక్క దాడి చేసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎల్లమ్మ తన ఇంటి వద్ద కూర్చుండగా వీధి కుక్క దాడి చేసింది. దీంతో ఆమె ఎడమ కాలికి గాయమైంది. వెంటనే గ్రామస్తులు వద్దురాలని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు. అనంతరం గ్రామంలోని కుక్కల బెడద లేకుండా అధికారులను ప్రజా ప్రతినిధులను చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పత్తి క్వింటాల్‌కు గరిష్ట ధర రూ.7850

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం కాటన్ విడి పత్తి 1959 క్వింటాళ్లు 126వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ.7850, మోడల్ ధర రూ.7700, కనిష్ట ధర రూ.7400 పలికింది. అలాగే కాటన్ బ్యాగ్స్‌లలో 42 క్వింటాళ్లు 20 మంది రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ.7400, మోడల్ ధర రూ.7200 కనిష్ట ధర రూ.6000 పలికిందని మార్కెట్ సెక్రటరీ గుగులోతు రెడ్డి తెలిపారు. జమ్మికుంట అడ్తి వ్యాపారుల సంఘం డీటీఎస్ చార్జెస్ ఆదాయపు పన్ను శాఖ అదనపు భారం పడుతున్నందున మార్కెట్ యార్డుకు గురువారం సెలవు ప్రకటించాలని కోరడం జరిగిందని, కాబట్టి తిరిగి ఈ నెల 24శుక్రవారం మార్కెట్ పునఃప్రారంభమవుతుందని, రైతులు గమనించి సహకరించాలని మార్కెట్ సెక్రటరీ కోరారు.

చెరువు శిఖాన్ని ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

మాదాపూర్ చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు.



నవతెలంగాణ - గన్నేరువరం : మండలంలోని మాదాపూర్ చెరువు శిఖం భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగన్ గ్రామస్తులను బుధవారం హెచ్చరించారు. చెరువును పూడ్చి ఆలయ నిర్మాణం చేపడుతున్నారని, రాత్రికి రాత్రి విగ్రహాలను పెట్టి, రేకుల షెడ్డు ఏర్పాటు చేశారని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ అధికారులు తహసీల్దార్ బావుసింగ్, ఎస్సై మామిడాల సురేందర్‌లతో కలిసి బుధవారం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చెరువులో ఎలాంటి కట్టడాలు చేపట్టరాదని, చెరువు కబ్జా చేశారని గ్రామస్తులు హ్యూమన్ రైట్స్ కమిషన్, హైకోర్టు, లోకాయుక్తను ఆశ్రయించారు. గ్రామస్తులు ఎలాంటి చర్యలు చేపట్టినా చట్టపరంగా శిక్షింపబడతారని హెచ్చరించారు. చెరువు భూమిలో రాత్రికి రాత్రి ఏర్పాటు చేసిన రేకుల షెడ్డును వెంటనే తొలగించాలని పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ నిర్మాణానికి చెరువు భూమిలో ఎన్నటికీ అనుమతులు లభించవన్నారు. వీరి వెంట ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్, అధికారులు గ్రామ ప్రజలు ఉన్నారు.

సమస్యలను, పాదయాత్ర డిమాండ్లను పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి



నవతెలంగాణ-కరీంనగర్ : జిల్లాలో సుమారు 13 వందల మంది గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు, డిమాండ్లు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అల్గునూర్ నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ..పారిశుధ్య కార్మికులకు రూ.15600లు, కారోబార్, బిల్ కలెక్టర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, వీధి దీపాల నిర్వహణ, వాటర్ సప్లై కార్మికులకు రూ. 19500లు, కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ విభాగంలో పని చేసే సిబ్బందికి రూ.22750ల వేతనం చెల్లించాలన్నారు. యాక్ట్ 2/94ను రద్దు చేసి పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించి వారిని అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. జీఓ నంబర్ 51ని సవరించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలన్నారు. పంచాయతీ కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటి స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5,50,000లు ఆర్థిక సహాయం చేయాలన్నారు. ఇప్పటికే మల్టీపర్పస్ వర్కర్ విధి నిర్వహణలో ప్రమాదానికి గురై డ్యూటీ చేయలేని స్థితిలో ఉన్న వారి, మరణించిన వారి కుటుంబ సభ్యులకు పంచాయతీల్లో ఉద్యోగ అవకాశం కల్పించాలని, దళితబంధును ప్రాధాన్యత క్రమంలో అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.

ఆలయాల పునరుద్ధరణకు కృషి

- అద్భుత క్షేత్రంగా రేకుర్తి లక్ష్మి నర్సింహా స్వామి టెంపుల్
- 24న ఆలయ గోపురం గడప కార్యక్రమం
- మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ-కరీంనగర్ : సమైక్య పాలనలో నిరాదరణకు గురైన ఆలయాల పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం రేకుర్తి గుట్టపై నిర్మిస్తున్న లక్ష్మి నర్సింహా స్వామి ఆలయ పునరుద్ధరణ పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 24న ఆలయ గోపురం గడప కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఘాట్ రోడ్డు పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. నెలన్నర రోజుల్లోగా పనులు పూర్తి చేసి, స్వామి వారి దర్శనానికి సిద్ధం చేయాలంటూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ప్రాచీన ఆలయాలకు పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. ఇందుకోసం ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టేందుకు వెనుకాడబోమన్నారు. రేకుర్తిలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని యాదాద్రికి దీటుగా గొప్ప క్షేత్రంగా తీర్చిదిద్దుతానన్నారు. రేకుర్తిలోని గుట్టపై స్వయంభువుగా వెలిసిన లక్ష్మినరసింహ స్వామి ఆలయాన్ని గొప్ప క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటి వరకు రూ.20కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మాణంతో పాటు ఆలయాన్ని నిర్మించామన్నారు. ఆలయ నిర్మాణానికి నిధులను కేటాయించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు ఎదుల్ల రాజశేఖర్, సుధగోని మాధవి కృష్ణ గౌడ్, గ్రంథాలయ చైర్మెన్ పొన్నం అనిల్, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు రాజేందర్ రావు, తోట రాములు, గుగ్గిళ్ల జయశ్రీ, ఏఈ రమణ రెడ్డి, మాజీ సర్పంచ్ నందెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రైవేటీకరణను ఆపాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్



నవతెలంగాణ - జమ్మికుంట : కేంద్ర ప్రభుత్వం రైల్వే ప్రైవేటీకరణ ఆపాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ మాస్టర్ చంద్రమౌళికి రైల్వే క్యాజువల్ కాంట్రాక్టు, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే ప్రయివేటీకరణ ఆపాలని, క్రాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు, సమాన పనికి సమానమే వేతనం అమలు చేయాలన్నారు. రైల్వే ఉద్యోగులకు ఎన్పీఎస్‌ని ఉపసంహరించుకోవాలని, ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేరళలో చెల్లిస్తున్నట్టు కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. కాంటాక్ట్ కార్మికులకు గూడ్స్ షెడ్ పార్సిల్ హమాలీలకు మంచినీరు, రెస్ట్ రూమ్స్, షెడ్స్ నిర్మించాలని రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు జమ్మికుంటలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కర్ణకొండ శ్రీనివాస్, కూనమల్ల విజేందర్, జరిగే స్వామి, అరుణ, విజయ పాల్గొన్నారు.

వరి పంటల పరిశీలన

నవతెలంగాణ - చొప్పదండి

మండలంలోని ఆర్నకొండ గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారులు గ్రామంలోని రైతుల వ్యవసాయ పంట పొలాలను పరిశీలించారు. వరిలో జింక్ లోపం గమనించిన చో జింక్ సల్ఫేట్-2జీఎం/ లీటర్ నీటికి పిచికారి చేయాల్సిందిగా కోరారు. ఎరువులు యూరియా25 కిలో ఎకరానికి పొటాష్ 15కిలో ఎకరానికి 20రోజుల వ్యవధిలో వాడుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.వంశీకృష్ణ, ఏఈవో రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR
ARB. No. 735 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Manager, Korutla Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant

VERSUS

JIDEGE NARESH KUMAR & Others
4. Konjarla Vikram S/o. Sathyanarayana Age: 34years, Occ: Prop: Vasanthi Market & Kiranam, Jagtial,R/o. H.no. 8-2-8/42/34, MIG-16, Dharoor Camp, Jagtial.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 15-03-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR
ARB. No. 1320 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Manager, SURYANAGAR Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant

VERSUS

AKULA RAM MOHAN & Others
2. Deepak Kumar Pattem, S/o. Ravinder, Age: 35yrs, Occ: M/s Sri Vinayaka Boys Hostel, R/o. H.no:3-7-502/1, Vavilalapally, Karimnagar.
4. Ravinder Pokala, S/o. Odaiah, Age: 37yrs, Occ: Salary Received From Sun Pharma, R/o. H.no: 9-3-23, Godamdagga, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 15-03-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR
ARB. No. 134 OF 2019

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Manager, Vidyanagar Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant

VERSUS

BADDEPURI NAVEEN KUMAR & Others
2. KANKANALA MAHENDER REDDY, S/o. Ramreddy, Age: 35years, Occ: Record Assistant, Co-Operative Electric Supply Limited, Siricilla, R/o. H.no. 7-3-131, Subash Nagar, Siricilla, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 15-03-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 235 OF 2022

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Manager, Ramnagar Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

SAMPATH REDDY PAKALA & Others
3. VENKATESH BACHU, S/O. DAMODER , AGED ABOUT 28 YEARS, OCC: M/S VENKATESHWARA KIRANAM NEAR POLICE QUARTERS GODAM GADDA KNR, R/O. H.NO:9-2-14, GODAMGADDA, KARIMNAGAR.
4. NAVEEN REDDY CHINTALA, S/O. MALLA REDDY, AGED ABOUT 28 YRS, OCC: BADLI WORKER IC.IA SRIRAMPUR, R/O. Q.NO:2962, NAGARJUNA COLONY, NASPUR, MANCHERIAL.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 15-03-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 3 OF 2022

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Manager, Korutla Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

SHAIK PEER SAAB & Others
3. Mohammad Khaja Pasha S/o. Moosa Age: 51years, Occ: SK Beedi Company, Korutla, R/o.H.no. 6-3-13, Bandapally, Korutla, Dist: Jagtial.
4. Mohammad Ashraf Ali S/o. Akbar Ali Age: 44years, Occ: Beedi Leaves Commission Agent, Jagtial, R/o. H.no. 5-4-171/1, Khazipura, Jagtial, Dist: Jagtial.
5. Gurram Gangadhar S/o. Chandraiah Age: 52years, Occ: Prop: Venkata Laxmi Battery Shop, Jagtial, R/o. H.no. 5-71/2, Govindapally, Jagtial, Dist: Jagtial.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 15-03-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 711 OF 2021

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Manager, Siricilla Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant

VERSUS

SWARGAM VIJAYA & Others
2. Jakkani Rakesh S/o. Balaiah Age: 31years, Occ: Siri Readymade Dresses, Siricilla, R/o. H.no. 11-6-60, PS Nagar, Siricilla, Dist: Rajanna Siricilla.
3. Bhujankar Sathish S/o. Balaraju Age: 36years, Occ: Mutton & Chicken Shop, Siricilla, R/o. H.no. 3-3-80, Kummari Wada, Old Bus Stand, Siricilla, Dist: Rajanna Siricilla.
5. Dasari Vijay S/o. Mallesham Age: 30 yrs, Occ: Vinayaka Coll Drinks And Bakery Business, R/o. H.no. 1-6-76, Padmanagar, Siricilla, Dist: Rajanna Siricilla.
6. Chiluka Ranjith Kumar S/o. Narayana Age: 37years, Occ: Cloth Busines & Beedi Commssion Agent, R/o. H.no. 7-7-45, Market Area, Siricilla, Dist: Rajanna Siricilla.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 15-03-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 2 OF 2022

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Manager, Siricilla Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

MERUGU ANJAIAH & Others
2. Mergu Kishan S/o. Sayanna Age: 50years, Occ: Sai Baba Electrical At Gollapally, R/o. H.no. 12-5-111, Gopal Nagar, Siricilla, Dist: Rajanna Siricilla.
6. Bhookya Thirupathi S/o. Reddy Naik Age: 45years, Occ: House Property & Realestate At Siricilla, R/o. H.no. 2-39, Reddy Nayak Adavi Padira, Yellareddypet, Dist: Rajanna Siricilla.
7. Mohammed Lal Mohammed S/o. Bashumiya Age: 49years, Occ: Driver-2 TSRTC Kamareddy Depot, R/o. Vill: Nagampet, Mdl: Gambhiraopet, Dist: Rajanna Siricilla.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 15-03-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 477 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Manager, Mankammathota Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

BHUKYA CHANDU NAYAK & Others
3. BANWATH RAJYA S/o. Gatya Age: 57years, Occ: Coal Cutter, Mandamarri Area, R/o. H.no.21-633, Kakatiya Colony, Rama Krishna Pur, Adilabad.
4. GUGULOTH BADDIYA S/o. Buchaiah Age: 57years, Occ: Conveyor Operator, Ramagundam-II Area, R/o. Block No. 8, Q.no. 110, Pothana Colony, 8 Incline Colony, Karimnagar.
5. GUGHULOTHU SHANKARAIAH S/o. Nanya Age: 53years, Occ: Support Man, Ramagundam-I Area, R/o. Block No. 16, MB 216, Pothana Colony, 8 Incline Colony, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 15-03-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

హుజురాబాద్ ఎంపీపీ రాణిపై అవిశ్వాసం

కలెక్టర్‌కు తీర్మాణం నోటీసును అందించిన ఎంపీటీసీలు

నవతెలంగాణ - హుజూరాబాద్ : హుజురాబాద్ ఎంపీపీ ఇరుమల్ల రాణిపై పలువురు ఎంపీటీసీలు బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాన నోటీసును అందజేశారు. హుజురాబాద్ మండలంలో 12మంది ఎంపీటీసీలు ఉండగా కాగా ఎంపీపీ రాణి నిరంకుశంగా వ్యవహరిస్తూ తమని ఇబ్బంది పాలు చేస్తుందని ఆరోపిస్తూ పదిమంది ఎంపీటీసీలు కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు అవిశ్వాస తీర్మాన నోటీసును అందజేశారు. అవిశ్వాస తీర్మానంపై సంతకం చేసిన వారిలో బండి రమేష్, మంతెన శ్రీనివాస్, నోముల నాగరాజు, గుడిపాటి సరిత, వైద్యుల శిరీష, రావుల లిత, గద్దల లలిత, కాసం పద్మ, మన్యాల రాధమ్మ, రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

ఉద్యోగం రాలేదని యువతి ఆత్మహత్య

నవతెలంగాణ - కొత్తపల్లి : కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లి గ్రామానికి చెందిన గంగిపల్లి శివాని(23) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బదిపెల్లి గ్రామానికి చెందిన గంగిపల్లి నాగవ్వ శంకరయ్యల కుమార్తె శివాని మంగళవారం ఉదయం 10గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయాన ఫ్యాన్‌కు చున్ని చుట్టి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. తండ్రి శంకరయ్య చెప్పిన వివరాల ప్రకారం శివాని ఎంబీఏ వరకు చదువుకున్నదని గత కొద్ది రోజుల నుండి ఉద్యోగం కొరకు హైదరాబాదులో ప్రయత్నించినప్పటికీ ఉద్యోగం రాలేదని మనస్థాపం చెంది, ఆత్మహత్య చేసుకున్నదని ఫిర్యాదు చేశారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నవతెలంగాణ - కొత్తపల్లి : కొత్తపల్లి మండలంలోని అయిలవేనిపల్లి గ్రామములో వ్యవసాయ బావి వద్ద అగస్తిని మురుము అనే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వలస కూలి మరణించాడు. మృతుని తమ్ముడు చెప్పిన వివరాల ప్రకారం అగస్తిని మురుము మంగళవారం ఉదయం ఏడు గంటలకు బయటకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదన్నాడు. ఎంతసేపటికి రాకపోయేసరికి తమ టేకేదారు, ఇతరుల సహాయంతో వెతికినా జాడ తెలియలేదని, బుధవారం ఉదయం గ్రామ శివారులో గల గ్రానైట్ ఫ్యాక్టరీ వెనకాల వ్యవసాయ బావి వద్ద ప్రమాదవశాత్తు బోల్తా పడి ముక్కు బాగాన తీవ్రమైన దెబ్బ తగలడం వల్ల రక్తం కారి చనిపోయాడని తెలిపారు. మృతుని తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎల్లా గౌడ్ అన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



నవతెలంగాణ - చొప్పదండి : పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలో సెంట్రల్ లైటింగ్ 100 ఫీట్ల రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న పనులను బుధవారం చొప్పదండి మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చొప్పదండి పట్టణ అభివృద్ధిలో భాగంగా అటవీ శాఖ అధికారుల అనుమతులతో రోడ్డుకు ఇరువైపులా గల చెట్లను నరికి వేసేందుకు సంబంధిత కాంట్రాక్టర్‌కు పూర్తి అనుమతులు ఇచ్చినట్టు తెలిపారు. చట్ట పరంగా జరుగుతున్న చెట్ల నరికివేత ఇతర పనులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా పట్టణ ప్రజలు దీనికి పూర్తిగా సహకరించాలని కోరారు.

సర్పంచ్‌కు సుడా చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-మానకొండూర్ : మండలంలోని పచ్చునూర్ గ్రామ సర్పంచ్ నర్మెట వసంత, ఆమె కుమారుడు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై కరీంనగర్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి రామకష్ణరావు బుధవారం చికిత్సపొందుతున్న ఆసుపత్రికి వెళ్లి వసంతను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సదాశివపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. విఆర్ వెంట జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షులు శాతరాజు యాదగిరి, నామాల శ్రీనివాస్, సంపత్ రెడ్డి, చుక్కారెడ్డి ఉన్నారు.

ఊటిపల్లిలో 'కంటి వెలుగు' శిబిరం



నవతెలంగాణ - కథలపూర్ : మండలంలోని ఊట్ పెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పరీక్ష శిబిరం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి సర్పంచ్ గజ్జెల స్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏజీబీ గణేష్, ఎంపీటీసీ బాధినేని రమేష్, డైరెక్టర్లు ఏజీబీ మహేందర్, ఆకుల నర్సయ్య ఉన్నారు.

ఉప కాలువ సమస్య పరిష్కారానికి కృషి



నవతెలంగాణ - గన్నేరువరం : మండలంలో మాదాపూర్, హనుమాజీపల్లి, మైలారం గ్రామాల రైతులకు సాగునీరు అందజేసే డి-9, 1-ఎల్ ఉపకాల్వ పనులు అసంపూర్తిగా వదిలివేయడంతో పంటలు ఎండుతున్నాయని రైతుల పక్షాన మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నగునూరి శంకర్, మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ల ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఆయా గ్రామాల రైతుల తో కలిసి హనుమాజీ పల్లె నుండి మాదాపూర్ గ్రామం వరకు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. మాదాపూర్ గ్రామంలో రెవిన్యూ అధికారులు నిర్వహించిన గ్రామసభలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాలువ ద్వారా సాగునీరు అందుతుందని వరి సాగు చేశామన్నారు.అధికారుల నిర్లక్ష్యంతో కాలువ పనులు మొత్తం పూర్తయినప్పటికీ కేవలం ఒకచోట 150 మీటర్ల వరకు పనులు చేయకపోవడంతో నీటి సరఫరా జరగక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభకు హాజరైన ఆర్డీవో ఆనంద్ కుమార్ ను కాల్వ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని నిలదీశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మరో రెండు, మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అసంపూర్తిగా ఉన్న కాల్వపనులను పూర్తి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. చేతికి అందవలసిన పంటలు సాగునీటి కరువుతో ఎండిపోతున్నాయని వ్యవసాయ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతుల కష్టాలను ఉన్నతాధికారులకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ గ్రామ సభ లో సర్పంచ్ కుమ్మరి సంపత్, తహసిల్దార్ ఇస్లావత్ బావు సింగ్ , ఎస్సై మామిడాల సురేందర్ , నాయబ్ తహ సిల్దార్ మహేష్, గిర్దవార్ రజనీ కుమార్,బిజెపి మండల ఉపాధ్యక్షులు వీరగోని వెంకటేష్, దళిత మోర్చా అధ్యక్షులు భామండ్ల రాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ మచ్చ మురళి కృష్ణ, గంగాధర తిరుపతి, స్వామి రెడ్డి పాల్గొన్నారు.

యువతి వివాహానికి సాయం

నవతెలంగాణ - పెగడపల్లి : పెగడపల్లి మండల పరిధిలోని బతికేపల్లి గ్రామానికి చెందిన సుంకే సోనియా నిరుపేద కుటుంబం కావడంతో ఆమె పెళ్లికి మానవత్వంతో ఆలోచించి ఓరుగంటి రమణారావు అభిమానులు ఒక పట్టు చీరతోపాటు రూ.5016 ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మడిగెల తిరుపతి, అందే వెంకటేశం, షకీల్, పొనుగంటి రాజయ్య తాటిపర్తి రవీందర్ రెడ్డి, బెక్కం మల్లేశం, సుంకె అంజయ్య, ఎన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ - తిమ్మాపూర్ : చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు చిగురుమామిడి ఎస్సై డి.సుధాకర్, సిబ్బంది శ్రీనివాస్, దేవయ్యలు కలిసి వెళ్లి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్ చేశారు. అనుమతి లేకుండా ఇందుర్తి వాగు నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ల యజమానులు శ్రీనివాస్, సంతోష్‌లుగా గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఎంతటివారైనా ఉపేక్షించబోమని ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా సమాచారం సేకరించిన కానిస్టేబుల్‌లను ఎసై అభినందించారు.

వార్డ్ సభ్యుని రాజీనామా



నవతెలంగాణ - కథలపూర్ : మండలంలోని భూ ఉన్నణ రావుపేట గ్రామ ఒకటో వార్డ్ మెంబర్ మామిడిపెల్లి లింగారెడ్డి తన పదవికి రాజీనామా చేసి బుధవారం ఎంపీడీఓ జనార్ధన్‌కు లేఖ అందించారు. ఇన్నాళ్లు గ్రామపంచాయతీ సంబంధించిన నిధుల వివరాలు తెలపడం లేదని, వార్డులో జరిగే తమకు అన్నారు. వార్డు మెంబరైనప్పటికీ ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానం లేదని, గౌరవం లేదని వాపోయారు. ప్రజాప్రతినిధిగా ఎంపికై గౌరవం లేని పదవులు కొనసాగడం ఇష్టం లేక రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో జనార్ధన్, ఎంపీ ఓ గంగాధర్‌లకు అందించానని లింగారెడ్డి చెప్పారు.

పర్యాటకంగా అగ్రస్థానంలో కరీంనగర్

- ఐలాండ్‌ల నిర్మాణంతో నగరానికి సరికొత్త శోభ
- మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ-కరీంనగర్ : మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణాలతో పర్యాటకంగా దేశ చిత్రపటంలో కరీంనగర్ అగ్రస్థానంలో నిలువనుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మానేర్ తీగల వంతెన వద్ద నిర్మించనున్న ఐలాండ్ పనులను బుధవారం పరిశీలించారు. ఐలాండ్ల డిజైన్స్‌లో చేయాల్సిన మార్పులు చేర్పులను కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మార్చి 31వ తేదీలోగా కేబుల్ బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, కేబుల్ బ్రిడ్జి ప్రారంభం లోగానే ఐలాండ్స్ పనులను పూర్తి చేస్తామన్నారు. కరీంనగర్‌లో నిర్మించబోయే ఐలాండ్స్ నగరానికి సరికొత్త శోభను తీసుకురానున్నాయని అన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ పనులు కూడా చురుకుగా సాగుతున్నాయని, ఆగష్టులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మానేరు రివర్ ఫ్రంట్‌లో ప్రపంచంలోనే మూడోదైన అతిపెద్ద ఫౌంటెన్‌ను రూ.60కోట్లతో నిర్మిస్తున్నామని, ఇప్పటికే ఫౌంటెన్ టెండర్ ప్రక్రియ పూర్తి కాగా వారం రోజుల్లోగా భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ నిర్మాణాలన్నీ పూర్తయితే కరీంనగర్ రూపురేఖలు మారి గొప్ప నగరంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, సూడ చైర్మెన్ జీవీ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, ఆర్డీఓ ఆనంద కుమార్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు వన సందర్శన

నవతెలంగాణ - సైదాపూర్: పచ్చదనంతోపాటు అటవీ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడంలో భాగంగా వేన్కేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులను హుజురాబాద్ ఫారెస్ట్ అధికారులు బుధవారం మండలంలోని రాయికల్ జలపాతాన్ని వనదర్శిని పేరుతో రాయికల్‌లోని అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు విద్యార్థులకు ఫారెస్ట్‌లో కొన్ని ప్రాంతాలను విద్యార్థులకు చూపించి కొండల నుండి వచ్చే నీటిని కందకాలు నిర్మించి నీటిని నిల్వ చేసే పద్ధతి చెక్ డ్యాంల ద్వారా నిర్మాణాలు వాటి ఉపయోగాలు వివరించారు. చెట్ల పెంపకం ఔషద పండ్ల కలప మొక్కల పెంపకం వివరించారు. నీటి సంరక్షణ వన సంరక్షణ వన మూలికా వన్య మృగ సంరక్షణ చర్యలు తీసుకుంటున్న పద్ధతులును వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు రాజేశ్వర్‌రావు సౌమ్య జలిలోద్దిన్ సురేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఖైరున్నిస బేగం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇచ్చిన ఇండ్ల హామీ నెరవేర్చాలి

లేకుంటే ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేస్తాం..

సీపీఐ(ఎం) తంగళ్ళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ



నవతెలంగాణ - తంగళ్ళపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని.. లేకుంటే ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి పేదలకు గుడిసెలు వేస్తామని సీపీఐ(ఎం) తంగళ్ళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ అన్నారు. ఇండ్ల హామీపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని.. వెంటనే హామీలను అమలు చేసి, న్యాయం చేయాలని పలు డిమాండ్లతో బుధవారం అర్హులైన వారితో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాడూరు ఎక్స్‌రోడ్డు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతున్నా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల హామీ అమలు చేయడం లేదన్నారు. తంగళ్ళపల్లి మండలంలో కేవలం 19 గ్రామాలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. అవి కూడా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిర్మాణం కాలేదన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు అనేకమంది ఇంటి అద్దెలు చెల్లించలేక ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఇండ్లను యుద్ధ ప్రాతిపదికన వెంటనే పునఃనిర్మాణం పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని కోరారు. అదేవిధంగా అర్హులైన ఇల్లు లేని నిరుపేదలందరికీ స్థలం కేటాయించి.. ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు అందించాలని, స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామంలో కూడా ఖాళీగా అసంపూర్తి నిర్మాణమై వదిలేసిన వారందరికీ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని కోరారు. ఇందిరమ్మ కాలనీలోని అన్ని ప్లాట్లను ఆన్లైన్ చేసి (రెగ్యులరైజ్) క్రమబద్ధీకరణ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొత్త పట్టాలను మంజూరు చేయాలని కోరారు. రెండు రూములు మాత్రమే ఉన్నవారందరికీ ఇంకొక రూము నిర్మించుకోవడానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ డిమాండ్లను నెరవేర్చని పక్షంలో తమపార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని, అవసరమైతే మండలంలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి నిరుపేదలతో ఆక్రమించి పేదలకు గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు మోర అజయ్, గోవిందు లక్ష్మణ్, శ్రీరాముల రమేష్‌చంద్ర, కుడిక్యాల కనకయ్య, గోరంతల రాజమల్లు, పులి గోపాల్, వేణు, పోచమల్లు, మహేష్, సాయి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు 24న అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ - పెద్దపల్లి : ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఫిబ్రవరి 24న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదనాచారి ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద తయారీ, సేవా రంగ పరిశ్రమల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల పైన అవగాహన కల్పించనున్నామని, 18 సంవత్సరాలు నిండిన ఉత్సాహవంతులైన యువతీ, యువకులు, స్వచ్ఛంద సంస్థలు, స్వశక్తి మహిళా సంఘాలు, సొసైటీ రిజిస్ట్రేషన్ కింద రిజిస్టర్ అయిన సంస్థలు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు.

మెరుగైన వైద్యం కోసమే ఆసుపత్రి నిర్మాణం

వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు



నవతెలంగాణ - చందుర్తి : మెరుగైన వైద్యం కోసమే నూతన ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలో రూ.కోటీ 56లక్షలతో ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చందుర్తి మండల ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందించడానికి అన్ని సదుపాయాలతో ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నట్లుగా తెలిపారు. లింగంపేటలో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసారు. తదనంతరం వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేసారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ అరుణరాఘవరెడ్డి, ఎంపీపీ లావణ్య, స్థానిక నాయకులు ఉన్నారు.

జర్నలిస్టులు ఈ-శ్రమ్ లో నమోదు చేసుకోవాలి

సిరిసిల్ల జిల్లా కార్మిక అధికారి రఫీ


ఈ శ్రామ్ కార్డ్ స్వీకరిస్తున్న జర్నలిస్టు

నవతెలంగాణ - సిరిసిల్ల
అర్హులైన జర్నలిస్టులు అందరూ ఈ-శ్రమ్‌లో నమోదు చేసుకోవాలని సిరిసిల్ల జిల్లా కార్మిక అధికారి రఫీ అన్నారు. జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఈ-శ్రమ్ నమోదు కార్యక్రమాన్ని జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథంతో కలిసి జిల్లా కార్మిక శాఖ అధికారి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈపిఎఫ్, ఈఎస్ఐ లేని ప్రతి ఒక్కరూ ఈ శ్రమ్‌లో నమోదు కావచ్చునని తెలిపారు. ఈ శ్రమ్‌లో చేరిన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వపరంగా అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నారనీ చెప్పారు. ప్రమాదవశాత్తు మృతిచెందినా, శాశ్వతంగా అంగవైకల్యం కలిగిన వారికి రూ.2లక్షల బీమా, పాక్షిక అంగవైకల్యం కలిగితే రూ.1లక్ష బీమా ఉచితంగా అందిస్తూనే ఇతర ప్రయోజనాలు కల్పిస్తారన్నారు. 16 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయసుగల ఫిఎఫ్ సిఎస్ఐ లేని ప్రతి ఒక్కరూ దీనికి అర్హులని,దీనికి సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్న 14434 నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం మాట్లాడుతూ జర్నలిస్టులను ఈ శ్రమ్ లో నమోదు చేసేందుకు సిరిసిల్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్ కుమార్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమం తీసుకోవడం శుభ పరిమాణమని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఈ- శ్రమ్‌లో నమోదైన వారికి కార్డులు అందజేశారు. ఈ- శ్రమ్ ప్రచార కరపత్రాలు, వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరించారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ - ఓదెల
ఓదెల మండలంలోని కనగర్తి, గుండ్లపల్లి గ్రామాల్లో బుధవారం పలు అభివృద్ధి పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేయడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభించారు. కనగర్తి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా 18 లక్షలు, ఎస్‌డిఎఫ్ నిధులు రూ.10లక్షలు, 16లక్షల గ్రామపంచాయతీ నిధుల ద్వారా గ్రంథాలయం, వ్యాపార సముదాయాల భవనం, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. గుండ్లపల్లి గ్రామంలో 12లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకాదేవి, సర్పంచులు కోట దామోదర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఎంపిటిసి అరెల్లి సరోజనమొండయ్య, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు కావటి రాజు యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు గుండేటి మధు యాదవ్, పిట్టల సరితరవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

కొనరావుపేట ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ - కొనరావుపేట
కొనరావుపేట మండల ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవాధ్యక్షుడు మంగళగిరి శ్రీనివాస్ బుధవారం తెలిపారు. నూతన అధ్యక్షుడిగా రొక్కం దేవారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జొన్నల రాజేందర్, ఉపాధ్యక్షులుగా తడుక శ్రీనివాస్, డప్పుల కరుణాకర్, కోశాధికారిగా దుంపేట నాగరాజ, సంయుక్త కార్యదర్శులు గండి నరేష్, ప్రదీప్‌రెడ్డి, కార్యదర్శులు డప్పుల నరేష్, అన్నబోయిన సురేష్, ముఖ్య సలహాదారులు తిరుపతిరెడ్డి, సంజీయ్, కార్యవర్గ సభ్యులు మల్యాల ప్రసాద్, చిటి దీపు, సాసాల సురేష్, దిలీప్ గౌడ్, సాసాల గంగాధర్, బంటు నవీన్, తాళ్లపల్లి శ్రీకాంత్, దండు దేవేందర్ ఎన్నికయ్యారు. తొమ్మిదవసారి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అధ్యక్షుడు దేవారెడ్డి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక తీసుకునేందుకు అనుమతివ్వాలని వినతి



నవతెలంగాణ - ముత్తారం : ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలోని ప్రజల ఇంటి నిర్మాణ అవసరాల కోసం పక్కనే ఉన్న మానేరు నుంచి ఇసుక తీసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ తహశీల్దార్ కె.వరంధన్‌కు ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ప్రజల ఇంటి నిర్మాణ అవసరాల కోసం మానేరు నుంచి ఇసుక తీసుకోనివ్వడం లేదని, ప్రస్తుతం సాండ్ టాక్స్ కూడా పని చేయడం లేదు కాబట్టి గ్రామ ప్రజల ఇబ్బందులకు గురవుతున్నారని, గ్రామంలో ఉన్న ట్రాక్టర్ల ద్వారా గ్రామ ప్రజల అవసరాల కోసం ఇసుక తీసుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా అనుమతులు ఇవ్వాలని కోరారు.

అథ్లెటిక్స్ విజేతకు ఎమ్మెల్యే అభినందన



నవతెలంగాణ - గోదావరిఖని : ఇటీవల హర్యానా రాష్ట్రం కురుక్షేత్రలో జరిగిన నాలుగవ ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2023 పోటీలో పలు పతకాలను సాధించిన రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కంటెవాడ రాధను బుధవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అభినందించి సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానిక సింగరేణి కార్మికుడైన బుగ్గాజి భార్య రాధ అథ్లెటిక్స్‌లో రన్నింగ్ పోటీలో పలు విభాగాల్లో పతకాలను సాధించడం ఎంతో అభినందనీయమన్నారు. అస్సాంలో జరిగే పోటీలలో రాధ పాల్గొనేలా సింగరేణి తగిన ప్రోత్సాహించాలని సూచించారు.

ఓడేడులో ముగిసిన కంటి వెలుగు

నవతెలంగాణ - ముత్తారం : ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో పది రోజులుగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం బుధవారం ముగిసింది. మొత్తం 1641 మదికి స్క్రీనింగ్ చేశారు. 186 మందికి రీడింగ్ గ్లాసెస్, 152 మందికి దూరం దగ్గర చూపునకు సంబంధించి డిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ చేశారు. కంటి ఆపరేషన్ అవసరమున్న 128 మందిని ఆపరేషన్ కోసం ఐయ్యర్ సెంటర్స్‌కు రిఫర్ చేశారు. కార్యక్రమానికి సహకరించిన సర్పంచ్, ఎంపిటిలకు ఈ సందర్భంగా క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ కొట్టె కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ ధన్యవాదాలు తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 238 OF 2022

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, Siricilla Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant
VERSUS
KASTURI THIRUPATHI & Others
2. ABDUL GHANI MOHAMMAD, S/O. MAHABUB ALI, Aged About 52 Years, Occ: Head Constable Konraopet, R/o. HNO.1-50, REPAKA, REDDY WADA, ELLANTHAKUNTA, SIRICILLA, TELANGANA.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 15-03-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 231 OF 2022

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, Rampur Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant
VERSUS
KRISHNA KOMALA & Others
3. RAJAMALLAMMA KANDUKURI, W/O. LINGAIAH, Aged About 53 Years, Occ: P.H.C K.M.C Karimnagar, R/o. HNO 4-5-147, WALMIKINAGAR, KARIMNAGAR, KARIMNAGAR,TELANGANA.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 15-03-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 643 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, Godavarikhani Branch,
D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant
VERSUS
THARUN MOLUGURI & Others
1. THARUN MOLUGURI, S/o. Raghavulu, aged about: 34years, Occ: Private School Teacher. Krishnaveni Talent Scool-gdk,R/o. HNO 20-1-98/53, JAI BHEEM NAGAR, GODAVARIKHANI, RAMAGUNDAM, TELANGANA.
3. SAMPATH BILLA, RAJAIAH, aged about 35 years, Occ: Sgt.Gandhi Park Primary School Teacher, R/o. HNO 15-3-846, LBNAGAR, GODAVARIKANI, PEDDAPALLI,TELANGANA.
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 15-03-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

హరిత బయోటెక్ ప్లాంట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హరితా బయోటెక్ ప్లాంట్ రెన్యూవల్ కోసం జిల్లా కలెక్టర్‌కు ప్లాంట్ యాజమాన్యం ధరఖాస్తు చేసుకోగా బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ రెస్టోర్ కేంద్రాన్ని పరిశీలించి నీటి వినియోగం, అందుకు చేపట్టిన పైప్ లైన్, విద్యుత్ వినియోగం తదితర విషయాలను గురించి విచారించారు. అనంతరం పర్లపల్లి గ్రామంలోని ఫ్యాక్టరీని సందర్శించి అక్కడ చేపడుతున్న పనులు, మిషనరీల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సిఈఓ ప్రియాంక, ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, తహసీల్దార్ కనకయ్య, ఇరిగేషన్, పొల్యూషన్ అధికారులు, హరితప్లాంట్ సిబ్బంది పాల్గొన్నారు.

నిధులు జారీ చేయండి..

నవతెలంగాణ - కరీంనగర్ : ఫీ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌లకు ప్రభుత్వం నిధులు జారీ చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి అన్నారు. బుధవారం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాకేష్ చారి మాట్లాడుతూ..ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు కలిపి 4 సంవత్సరాలుగా మొత్తం రూ.4592కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలే రూ.3050 కోట్ల వరకు ఉన్నాయని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు తాజా బడ్జెట్‌లో రూ.2870 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, అంటే పెండింగ్ బకాయిలకు కూడా ఈ నిధులు సరిపోయే పరిస్థితి లేదన్నారు. ఫీ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను 3 నెలలకు ఒకసారి వాయిదాల పద్ధతిలో చెల్లించేలా ప్రభుత్వం గతంలో మార్గదర్శకాలను తీసుకొచ్చిందని, దీని ప్రకారం విద్య సంవత్సరం ప్రారంభంలో 25శాతం, మధ్యలో 50శాతం, చివర్లో మరో 25శాతం చెల్లిస్తామని పేర్కొంది, కానీ ఈ విధానాన్ని పాటించడం లేదన్నారు. ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లింపులో భాగంగా ఆయా కళాశాలలకు ప్రభుత్వం ఏడాది క్రితం నిర్దేశిత మొత్తాలలో టోకెన్ లను జారీ చేసినా, ఇంత వరకు ఆ నిధులను విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలో దాదాపు 14 లక్షల మంది విద్యార్థులు బాధపడుతున్నారని వాపోయారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధికార ప్రతినిధి బోయిని ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బియ్యాని తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

న్యాక్ ఉన్నత శ్రేణి గ్రేడ్ పొడగింపు

నవతెలంగాణ-కరీంనగర్ : నగరంలోని స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలకు యుజీసీ ఇటీవల స్వయం ప్రతిపత్తి హెూదాను ప్రకటించింది. గతంలో కళాశాలకు గల న్యాక్ 'ఏ' గ్రేడును పునరుద్ధరిస్తూ న్యాక్, బెంగళూరు కార్యాలయం నుంచి ధృవపత్రాన్ని పంపింది. కళాశాల వనరులు, వసతులు, విద్యార్థుల ప్రవేశాలు, ఉపకార వేతనాలు, పరిశోధనలు, బోధనా పద్ధతుల్లో సృజనాత్మకత, ప్రయోగాత్మక పరీక్షలు, బంద చర్చలు, క్రీడలు, గ్రంథాలయ సౌకర్యం, హరిత క్లబ్బులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ లాంటి పలు అంశాల నివేదికలని ఆన్‌లైన్ ద్వారా పరిశీలించి బృందం ప్రత్యక్ష పర్యవేక్షణను మినహాయిస్తూ డిసెంబర్ 2027 వరకు 'ఏ' గ్రేడును పొడగింపు జారీ చేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.రామకృష్ణను, వారి అధ్యాపక బృందాన్ని కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ ఫోన్ ద్వారా అభినందించారు. కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఐక్యూ ఏసీ సమన్వయ కర్త డాక్టర్ ఎస్.ఓదెల కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఆడేపు శ్రీనివాస్, జీసీజీటీఏ కార్యదర్శి డాక్టర్ కె.సురేందర్ రెడ్డి, డాక్టర్ సతీష్, డాక్టర్ కే.మల్లారెడ్డి, డాక్టర్ పురుషోత్తం, పర్లపల్లి రాజు, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ పి.ముత్తన్న, శుకూర్, ఏఓ కామరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

గ్రామ ప్రజల పాదయాత్ర



నవతెలంగాణ-మల్యాల : జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.100కోట్లు తక్షణ మంజూరు చేసిన విషయం విదితమే. అవసరమైతే రూ.600 కోట్లు కూడా మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో మండలంలోని ముత్యంపేట గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయం రాష్ట్రంలోనే కాక, దేశంలోనే ప్రత్యేకత సంతరించుకోబోతుందన్న ఆనందంతో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి దాదాపు 1000 మంది ప్రజలు సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరగా పనులు పూర్తి కావాలని సర్పంచ్ తిరుపతి రెడ్డి ముడుపును కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్‌కు తమ గ్రామం ఎల్లవేళలా రుణపడి ఉంటుందన్నారు. ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వంలో నోచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అతి త్వరలోనే కొండగట్టు పరిసర ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని ఆనందం వ్యక్తం చేశారు. తన సర్పంచ్ పదవీ కాలంలో ఇంత పెద్ద అభివద్ధి పనులు జరగడం ఆంజనేయ స్వామికి ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. అనంతరం సంక్షిప్త భోజనాలను ఏర్పాటు చేశారు. సామూహికంగా ప్రజలందరితో పాటు దిగువన గల భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేణుక దేవరాజు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

8ఏండ్లలో మంత్రి ఎవరికి న్యాయం చేశారు

నవతెలంగాణ - వెల్గటూర్ : మేడారం నుంచి వెల్గటూర్ కాలువ కింద పోయే భూములకు సంబంధించిన రైతులు నష్టపరిహారం కొరకు గత సంవత్సరం నుంచి కలెక్టర్ చుట్టూ మంత్రి చుట్టూ రైతులు తిరుగుతున్నారని జగిత్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు మాజీ జెడ్పీ చైర్మెన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు నష్టం జరిగినదానికి తగిన నష్ట పరిహారం ఇప్పించండని మాత్రమే కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. రూ.20వేల కోట్లతో లిఫ్ట్ ఏర్పాటు చేసి ఎంతో మంది రైతుల భూములను లాక్కున్నారని, వెల్గటూర్ మండల ప్రాంతం మొత్తాన్ని మంత్రి నిర్వీర్యం చేశారని ఆరోపించారు. సుమారు 5వేల మంది కార్మికులు ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ వెల్గటూర్ గుట్ట మీద ఆధారపడి జీవనాన్ని పొందుతున్నారని, 292 ఎకరాలు భూమిని పోలీసులను పెట్టి పని చేసే కార్మికులను బెదిరించి వారిని అక్కడి నుండి బలవంతంగా పంపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్‌రెడ్డి, ధర్మారం మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బిల్లుల పెండింగుపై ఆర్థిక మంత్రికి వినతి

నవతెలంగాణ - జగిత్యాలటౌన్ : రిటైర్మెంట్ ఉద్యోగుల, సర్వీసులో ఉన్న ఉద్యోగుల ప్రయోజనాల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని బుధవారం ఆర్థిక మంత్రి హరీష్ రావును తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించామని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్ కుమార్ తెలిపారు. పదవీ విరమణ పొందిన పలువురి పెన్షనర్ల రిటైర్మెంట్ ప్రయోజనాల గ్రాట్యుటీ, కమ్యూటెడ్ పెన్షన్ బిల్లులు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు సైతం పెండింగులో ఉన్నాయని, ఉద్యోగుల జీపీఎఫ్, జీఎల్ఐ, తదితర బిల్లులు సత్వరం విడుదల చేయాలని మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

మహిళాసభ్యులకు వ్యాపార లావాదేవీలపై అవగాహన

నవతెలంగాణ-జగిత్యాల : జగిత్యాలలో మహిళ సభ్యుల యూనిట్లకు వ్యాపార లావాదేవీల నిర్వహణ పై బుధవారం ప్రత్యేక అవగాహన కల్పించారు. హైదరాబాద్‌కి చెందిన స్టేట్ టీ-లైఫ్ ఆర్గనైజేషన్ సంస్థ మహిళ ఎంటర్‌ప్రెన్యూర్ ప్రతినిధులు జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో సెర్ప్ ఏపీడీ సుధీర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మహిళ సంఘాలు చేస్తున్న వివిధ ఉత్పత్తుల కు మార్కెటింగ్ సౌకర్యం, ఉత్పత్తులకు బ్రాండింగ్, వివిధ ఉత్పత్తులకు వివిధ సంస్థలతో అనుసంధానం, బిజినెస్ ప్లాన్ పై జిల్లా కేంద్రంలో అవగాహన కార్యక్రమం త్వరలో ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం మహిళ స్వశక్తి సంఘాల వారు నిర్వహిస్తున్న యూనిట్ సభ్యులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ గురించి చర్చించారు.

ఆస్తి పన్నుపై రెండు శాతం వడ్డీ మినహాయింపు



నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి పట్టణంలోని ప్రజలు వాణిజ్య సముదాయ యజమానులు తమ ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించి రెండు శాతం వడ్డీ మినహాయింపు పొందగలరని చొప్పదండి మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ సూచించారు. చొప్పదండి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన కమిషనర్ పి శాంతి కుమార్ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ల సమక్షంలో పట్టణ పరిధిలోని వాణిజ్య సముదాయాల యొక్క యజమానులతో ఆస్తి పన్నులపై సమావేశాన్ని నిర్వహించారు. ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు పట్టణ వాణిజ్య గృహాల యజమానులు తమ ఆస్తి పన్నుల ను తగ్గించాలని కోరగా కౌన్సిల్ సభ్యులు సానుకూలంగా స్పందించారు.

మోడీ నియంతృత్వ విధానాలు దేశానికి ప్రమాదకరం

అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి దేబబ్రత బిస్వాస్



నవతెలంగాణ-కరీంనగర్ : ప్రజాస్వామ్య విలువలకు తీవ్ర ముప్పు కలిగించే మోడీ నియంతృత్వ విధానాలు దేశానికి ప్రమాదకరమని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ ప్రధాన కార్యదర్శి దేబబ్రత బిస్వాస్ అన్నారు. మత జాతీయవాద వాతావరణాన్ని సృష్టించేందుకు బీజేపీ, సంఘ్ పరివార్ శక్తులు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభలను పురస్కరించుకొని హైదరాబాద్, హైదర్ గూడా, ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దేబబ్రత బిస్వాస్ మాట్లాడారు. ఉద్యోగ కల్పనా కల్పించి, భారీ లాభాలనిచ్చే ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ తన కార్పొరేట్ మిత్రులకు హెూల్ సేల్‌గా అమ్మేవేస్తుందన్నారు. బ్యాంకులు, ఎల్ఐసీలలో ఉన్న ప్రజల సొమ్ము భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభలు ఈనెల 23 నుంచి 26వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎఫ్‌బీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరాజన్, జ్యోతి రంజాన్ మహాపాత్రో, గోవింద్ రాయ్, తమిళనాడు శాఖ డిప్యూటీ చైర్మెన్ కేవీ కదిరీవం, యువజన లీగ్ ప్రధాన కార్యదర్శి అమరేష్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్వీ ప్రసాద్, ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి, కార్యదర్శి కె.తేజదీప్ రెడ్డి పాల్గొన్నారు.

టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా అధ్యక్షుడి వివాహ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ -కరీంనగర్: నగరంలోని స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మెన్, టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్ రమ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవోల సంఘం జిల్లా నాయకులు, పట్టణ సంఘం నాయకులు, వివిధ డిపార్ట్‌మెంట్స్ నుంచి వచ్చిన అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగులు కార్యక్రమానికి హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో విలసిల్లాలని పండితుల సమక్షంలో ఆశీర్వచన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి దారం శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు రాగి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి నేరెళ్ల కిషన్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్మెన్ తక్కలపల్లి రాజేశ్వరరావు



నవతెలంగాణ - జమ్మికుంట : కంటి వెలుగు కార్యక్రమాన్ని కంటి సమస్య ఉన్నటువంటి వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దీప్తి వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి సూపర్వైజర్ రత్న కుమారి, ఆఫ్టోమెట్రిస్ట్ అమరేందర్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నరేందర్, సాజిద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితబంధు రెండో విడత వేగవంతం చేయాలి



నవతెలంగాణ జమ్మికుంట : దళితబంధు రెండో విడత వేగవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రాచపల్లి సాగర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితబంధు పథకంలో భాగంగా మినీ డెయిరీ, రిటైల్ షాపులు ఎంచుకున్నటువంటి లబ్ధిదారులకు మాత్రం ప్రభుత్వం 50శాతంనిధులు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని లబ్ధిదారులు అందిన ఆ సగం నిధులతో అర కొర సరుకులతో వ్యాపారాలను నడపడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్లస్టర్ అధికారులు లబ్ధిదారులను రెండవ విడతకు ఎంపిక చేయడానికి వారి మొదటి విడతకు సంబంధించిన పూర్తి వివరాలను దళితబంధు యాప్‌లో నమోదు చేసి నెలలు దాటుతున్న ఈ అంశంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. లబ్ధిదారులు మాత్రం సంబంధిత ఎంపీడీవో ఆఫీసుల చుట్టూచెప్పులు అరిగేలా తిరిగినా రెండవ విడత డబ్బులు ఇవ్వడంలేదని ఆయన ఆరోపించారు. ఇకనైనా దళితబంధు రెండవ విడతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలిగంటి సతీష్, మడిపల్లి చక్రపాణి, మొలగురి రాజేందర్, రాం శివ, కొలుగురి రవీందర్, దాసారపు రాకేష్ పాల్గొన్నారు.

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలి : జువ్వాడి బ్రదర్స్

ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుల దిష్టిబొమ్మల దహనం



నవతెలంగాణ - మల్లాపూర్

మూసి వేసిన చక్కెర కర్మాగారాన్ని వెంటనే ప్రారంభించాలని కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణరావు అన్నారు. బుధవారం మండలంలోని చిట్టాపూర్ గ్రామం నుండి ముత్యంపేట చక్కెర కర్మాగారం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బంగారు తెలంగాణ అంటే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన చెక్కెర ఫ్యాక్టరీ మూసి వేయడమా, బీఆర్ఎస్ అధికారంలో వచ్చినప్పటి నుంచి రైతులను ఇబ్బంది పెట్టడం బాధాకరమన్నారు. నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ఎన్నికల సమయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని కచ్చితంగా తెరిపిస్తానని హామీ ఇచ్చారని, ఒకవేళ తెరిపించకపోతే ఇదే ఫ్యాక్టరీ గేటుకి ఉరి వేసుకుంటానన్నారని గుర్తుచేశారు. కానీ ఎమ్మెల్యే గెలిచిన తర్వాత షుగర్ ఫ్యాక్టరీ గురించి ఒక్క మాట కూడా మాట్లాడడం లేదన్నారు. ఇప్పటికి కూడా చెరుకు రైతులు, ఫ్యాక్టరీ కార్మికుల బాగు కోసం ఇసుమంతైన కృషిచేసిన దాఖలాలు లేవని మండిపడ్డారు. గతంలో ఇక్కడి నుండి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన కల్వకుంట్ల కవిత కూడా షుగర్ ఫ్యాక్టరీని 100రోజుల్లో తెరిపిస్తానని మాట ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ఎన్నికల సమయంలో ఎంపీ అర్వింద్ ఫ్యాక్టరీ కొనుగోలు చేసి నడిపిస్తానని కళ్లబొల్లి మాటలు చెప్పి రైతులను మోసం చేసి గెలిచాడన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని తెలిపిన విషయాన్ని గుర్తు చేస్తున్నామన్నారు. ఇకపై ప్రతి నెలా 22వ తేదీన ఒక్కో గ్రామం నుంచి ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర చేపడతామన్నారు. ఇది అక్టోబర్ వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుండ్ర శ్రీనివాస్‌రెడ్డి, చిట్టాపూర్ సర్పంచ్ సాయి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

గొర్రెలు మేకలకు

ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి

నవతెలంగాణ - పెగడపల్లి : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామస్థాయిలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు పెగడపల్లి మండల పరిధిలోని ల్యాగలమర్రి గ్రామంలో ఆ పార్టీ కమిటీ అనుబంధాల కమిటీలతో సమావేశాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని. గ్రామాల్లో పార్టీ విభేదాలకు తావునివ్వకుండా కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేస్తూ అభివృద్ధిలో దూసుకుపోతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. ప్రతిపక్షాల కుట్రలు తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నంచర్ల సింగిల్ విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి సురేందర్ రెడ్డి, ఉమ్మెత్తల భాస్కర్‌రెడ్డి, గుర్రాల లింగారెడ్డి, ఎంపీటీసీ మందపల్లి అంజయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నగావత్ తిరుపతి నాయక్, డైరెక్టర్ రాజు ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షుడు పుప్పాల ఆంజనేయులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ

పశువైద్యాధికారి విక్రమ్ కుమార్



నవతెలంగాణ - పెగడపల్లి : గొర్రెల మేకల్లో ఉన్న అంతర్ పరాన్నా జీవాల నిర్మూలనకు మందులు పంపిణీ చేస్తున్నట్లు పశువైద్యాధికారి విక్రమ్ కుమార్ అన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో బుధవారం గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు తాగించి శిబిరాన్ని పశువైద్యాధికారి విక్రమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోలి సురేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రాజు ఆంజనేయులు, వెటర్నరీ అసిస్టెంట్ సంతోష్, ఓఎస్ వినీల్ రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే 'మీరు నేను'

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : బీర్పూర్ మండల కేంద్రంలో మీరు నేను కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పల్లెనిద్ర చేశారు. బుధవారం ఉదయం బీర్పూర్ గ్రామంలో పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అధికారుల ద్వారా వాటిని పరిష్కరిస్తూ పర్యటించారు. గ్రామంలో సెలూన్ షాప్‌కు వెళ్లి ఎమ్మెల్యే నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వమిస్తున్న ఉచిత విద్యుత్ కార్యక్రమంపై అడిగి తెలుసుకున్నారు. దీంతో నాయి బ్రాహ్మణులు సంతోషం వ్యక్తం చేసి ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నారన్నారు. కేడీసీసీ జిల్లా మెంబర్ రాంచందర్ రావు, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు రమణ, సర్పంచ్ శిల్ప రమేష్, ఉప సర్పంచ్ హరీష్, మండల పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్, యూత్ అధ్యక్షులు రామచంద్రం గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షకులు పాత్రికేయులు

బీర్పూర్ టీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్‌కార్యవర్గానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందన



నవతెలంగాణ - జగిత్యాల టౌన్ : ప్రజాస్వామ్య పరిరక్షకులు పాత్రికేయులని పట్టభద్రుదల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం బీర్పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన టీయూడబ్ల్యూజే నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గొడిసెల రమేష్ మండల్ ప్రెసిడెంట్, సాతర్ల మహేష్ ప్రధాన కార్యదర్శి, గుమ్మడి రమేష్ ఉపాధ్యక్షుడు, చింత కృష్ణ, చీర్నేని శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి, తోట నరేందర్, పురంశెట్టి శ్రీనివాస్ కోశాధికారి, అడెపు రవి ఆర్గనైజింగ్ సెక్రెటరీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు సమాజ హితమే లక్ష్యంగా ప్రజలకు సమాచారం చేరవేయడంలో చేస్తున్న కృషి ఎనలేదన్నారు. భారత రాజ్యాంగంలో నాలుగో స్తంభంగా పేర్కొన్న పాత్రికేయ వృత్తి పవిత్రమైనదని మారుమూల మండలమైన బీర్పూర్ ప్రెస్ క్లబ్‌ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంతోపాటు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ పాత్రికేయులు అభినందనీయమన్నారు. పాత్రికేయులను ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు నిధులు సమకూర్చడంలో తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ ఎంపీపీ మసర్తి రమేష్, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లనూరి ప్రదీప్, ఉపాధ్యక్షుడు గడ్డల హరికష్ణ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శోభన్, నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పెగడపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం




నవతెలంగాణ - పెగడపల్లి : మండల మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ రాష్ట్ర కార్యదర్శి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా మద్దులపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ లోక నిర్మల మల్లారెడ్డి, వైస్ చైర్మన్ గా రాముల పల్లె గ్రామానికి చెందిన రాజు ఆంజనేయులు, డైరెక్టర్లుగా ఏడుమ్యాకల పద్మ ఇటిక్యాల కిరణ్ , పలుమార్ విజయ్ యాదవ్, అజ్మీర భూమా నాయక్, తడగొండ సాగర్, చెట్ల శ్రీనివాస్, పన్నాటి లావణ్య గంగాధర్, మడిగెల తిరుపతి, ఈరి కనకయ్య ముదిగంటి గోపాల్ రెడ్డి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, మెరుగు శ్రీనివాస్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కాసుగంటి రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభా సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్ లు నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

వెల్గటూర్ వైన్స్‌లో చోరీ

సెక్యూరిటీ గార్డుపై దాడి చేసి తాళాలు పగలగొట్టిన దుండగులు




నవతెలంగాణ - వెల్గటూర్ : మండల కేంద్రంలోని వైన్స్‌లో ముగ్గురు దొంగలు సెక్యూరిటీ గార్డ్‌పై దాడి చేసి సుమారు రూ.13వేల విలువగల మద్యం బాటిల్లు రూ.5వేలు ఎత్తుకెళ్లినట్టు ఎస్సై నరేష్ తెలిపారు. అర్ధరాత్రి ముగ్గురు వ్యక్తులు వెల్గటూర్ శివారులో ఉన్న మహాలక్ష్మి వైన్ షాప్ వద్ద ఉన్న వాచ్‌మేన్ కొత్తపల్లి మల్లయ్యపై దాడిచేసి వైన్ షాప్ షట్టర్ తాళాలు పగలగొట్టి లోపలికి వెళ్లి కౌంటర్‌లోని నగదును మద్యం బాటిల్లను చోరికి పాల్పడినట్లు వైన్ షాప్ సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న దాసరి లింగయ్య పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు సీసీ కెమెరా పుటేజీల ఆధారాంగా నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

యువకులకు అభినందనలు

నవతెలంగాణ - బుగ్గారం : ధర్మపురి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో బాగంగా 153 టీం లు పాల్గొనగా అందులో బుగ్గారం మండల కేంద్రానికి చెందిన పొన్నం రాహుల్ 11టీం ఘనవిజయం సాధించడంతో ఆ జట్టును బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. మండల యువకులను క్రీడల్లో ప్రోత్సహించడానికై వేముల పోచయ్య స్మరకార్థం రెండవ మండల స్థాయి టోర్నమెంట్ త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు నగునూరి చిన్న నర్సగౌడ్, బారతపు మహేష్, గౌరవ అధ్యక్షుడు నగునూరి రామగౌడ్,పొనకంటి కైలాసం, నగునూరి వెంకన్నగౌడ్ యువకులు కొడిమ్యాల శ్రీధర్, ముదారి కార్తీక్, మూర్తి పాల్గొన్నారు.

డాక్టర్ కె.రామకృష్ణ జాతీయ పురస్కారానికి ఎంపికైనందుకు అభినందన సభ

సెయింట్ జార్జ్ విద్యాసంస్థల అధినేత డా.పి. ఫాతిమా రెడ్డి

నవతెలంగాణ - కొత్తపల్లి : కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళశాల ప్రిన్సిపాల్, కవి, సాహితీ వేత్త, శాతవాహన విద్యాలయం పాలకమండలి సభ్యుడు కల్వకుంట్ల రామకృష్ణ జాతీయస్థాయి భారత్ భాష భూషన్ అవార్డుకు ఎంపికైనందుకు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించామని సెయింట్ జార్జ్ పాఠశాల చైర్మన్ డా.పి. ఫాతిమా రెడ్డి అన్నారు. కళశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్ర సమాజానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ రామకృష్ణ ఉన్నత విలువలను, అంకిత భావాన్ని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఏ. భార్గవ్, వి. నిరంజన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ మాదిగ



నవతెలంగాణ - చొప్పదండి : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను మోసం చేస్తున్న పార్టీ బిజెపి అని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ మాదిగ ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు మార్చి 15న హైదరాబాద్ రాజధాని ముట్టడిని విజయవంతం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మాదిగల సంగ్రామ యాత్రలో భాగంగా చొప్పదండి నుండి ప్రారంభమయ్యే పాదయాత్రను విజయవంతం చేయడం కోసం బుధవారం చొప్పదండి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ ఇంజం వెంకట స్వామి మాదిగ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలకు మాట ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టకుండా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వ వైఖరి నిరసనగా రాజధాని ముట్టడికి మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చిలుముల రాజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గజ్జల రాజేశ్వరి మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ లింగంపల్లి శ్రీనివాస్, నాయకులు శశి విన్, సతీష్, కళ్యాణ్, సాగర్, దాసు, కమలాకర్, సందీప్, రవి, శంకర్ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ - రాయికల్ : డంపింగ్ యార్డ్, కంపోస్టు షెడ్, వైకుంటదామం, బస్తీ దవాఖాన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లను మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ ఆదేశించారు. బుధవారం రాయికల్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కాంట్రాక్టు ఒప్పందం ప్రకారం పనులు చేపట్టాలని నాణ్యత ప్రమాణాల్లో లోపాలుంటే బిల్లులు ఆపేస్తామని హెచ్చరించారు. జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రతిరోజు నీరు అందిస్తూ క్యూరింగ్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రసాద్, నాయకులు ఏలిగేటి అనిల్, కల్లెడ ధర్మపురి, అచ్యుతరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ అజయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ - రాయికల్ : రాయికల్ తహసీల్దార్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ ఖాయ్యుంను రాయికల్ ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. సామాజిక సేవా కార్యక్రమంలో ముస్లిం సెంట్రల్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో రాయికల్ ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాక్ హైమద్, మోబిన్, మంజూరు ఖాన్, పాయ్యాజ్, సయ్యద్ రసూల్, నాయన్ సదర్ మునిర్, నజీర్, జలీల్, మహమ్మద్ షాకిర్, జామిల్, మసూద్, రషీద్ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీకి మద్ధతిచ్చే పార్టీలను గద్దెదింపుతాం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : బహుజనులందరికి మేలు జరగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలన్నా బహుజన రాజ్యంలోనే సాధ్యమవుతుందని వంచిత్ బహుజన అఘాడి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణాలో బహుజనులు ఎక్కువగా ఉన్నారని, ఏండ్లు గడుస్తున్నా బహుజనుల్లో అభివృద్ధి లేదన్నారు. బహుజనులు ప్రయోజనాలకోసం అంబేద్కర్ కుటుంబ పార్టీ అవసరం ఇక్కడ ఉందని గుర్తించారన్నారు. వచ్చే ఎన్నకల్లో 60స్థానాల్లో పోటీ చేస్తామని తెలిపారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ మతోన్మాదాన్ని పెంచిపోషిస్తోందని రాష్ట్రంలో బీజేపీని వ్యతిరేకిస్తున్నామని చెప్పే బీఆర్ఎస్ మతోన్మాదాన్ని అణచిన దాఖలాలు లేవన్నారు. త్వరలో నిజాం గ్రౌండ్‌లో పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి బహుజనుల్లో ఐక్యతను చాటుతమన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గవ్వల శ్రీకాంత్, తీగల శేఖర్, దాసరి వెంకటి, భూమ్ రాజ్, మహేందర్ ఉన్నారు.

గుండె పోటు లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన

నవతెలంగాణ - గోదావరిఖని

సింగరేణి ఆర్జీ-1 జీఎం కల్వల నారాయణ ఆదేశాల మేరకు ఏరియా వైద్య ఆరోగ్య విభాగం డిప్యూటీ సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో జిడికె 1, 3వ గనిపై ఉద్యోగులకు గుండెపోటు లక్షణాలు, నివారణ చర్యలపై హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.సుమన్ బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గని మేనేజర్ డి.రమేశ్ బాబు, సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస రావు, ఫిట్ ఇంజనీర్ శివ కుమార్, సర్వేయర్ ఐ.శ్రీనివాస్, సంక్షేమ అధికారి జి.హనుమంతరావు, గని పిట్ సెక్రటరీ సుంకరి నారాయణ, ఇతర అధికారులు ఉన్నారు.


అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఆఫీసర్

రామగుండాన్ని విద్యాసంస్థల కేంద్రంగా మార్చుకోవడానికి అన్ని పక్షాలు కృషిచేయాలి

సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కలవేన శంకర్


మాట్లాడుతున్న కలవేన శంకర్

నవతెలంగాణ-గోదావరిఖని : రామగుండాన్ని విద్యాసంస్థల కేంద్రంగా మార్చుకోవడానికి అన్ని పక్షాలు కృషిచేయాలని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కలవేన శంకర్ అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థుల భవిష్యత్తు - విద్యాభివృద్ధికై సదస్సును స్థానిక భాస్కర్ రావు భవన్‌లో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. సదస్సులో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, జిల్లా సహాయ కార్యదర్శి గోశిక మోహన్, నగర కార్యదర్శి కే.కనకరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కపూరి సూర్య, పాఠశాల, జూనియర్ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, నాయకులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి


కంటి వెలుగు ప్రారంభించిన జడ్పీటిసి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటిసి చీటి లక్ష్మణ్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అగ్రహారం గ్రామంలో బుధవారం కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునిగే అమృతదేవయ్య, సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, యాదవ సంఘం అధ్యక్షుడు మేండె శ్రీనివాస్‌యాదవ్, ఉపసర్పంచ్ బాలు పాల్గొన్నారు.

ముస్తాబాద్‌కు మల్లన్న సాగర్ నీళ్లు



నవతెలంగాణ - ముస్తాబాద్

మండలంలోని ముస్తాబాద్ పెద్ద చెరువులోకి మల్లన్న సాగర్ ప్రాజెక్టు నీరు కాలువల ద్వారా వస్తున్నట్లు ఎంపీపీ శరత్‌రావు తెలిపారు. ఎండాకాలంలో కాలువలు పారడం చరిత్రలో ఇప్పుడే చూస్తున్నామని, ముఖ్యమంత్రి కేసీఆర్ కృషివల్లే ఇది సాధ్యమైందని అన్నారు. ఆయనవెంట జెడ్పీటీసీ నరసయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు అజయ్ ఎంపిక



అజయ్‌ని అభినందిస్తున్న విద్యాసంస్థల నిర్వాహకులు

నవతెలంగాణ - సుల్తానాబాద్

పట్టణంలోని వివేకానంద జూనియర్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతోన్న బైరం అజయ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు కళాశాల డైరెక్టర్ రవీందర్, కరస్పాండెంట్ సుజాత తెలిపారు. బుధవారం పెద్దపల్లిలో జరిగిన జిల్లా స్థాయి 1500 మీటర్ల పరుగు పందెంలో అజయ్ మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చందు, వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి, సాధన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కిరణ్, అధ్యాపకులు రజిత, రామకృష్ణ, పిటి సంతోష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ, నాయకులు

నవతెలంగాణ - జూలపల్లి : జూలపల్లి మండల కేంద్రంలో కూర్మపల్లిలోని ప్రభుత్వపాఠశాల నుండి బీరన్న దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి బుధవారం ప్రారంభించారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ధారబోయిన నర్సింగ్ యాదవ్, ఉపసర్పంచ్ కొప్పుల మహేశ్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ - గోదావరిఖని : గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద సిపిఐఎంఎల్ ఆవిర్భావ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకులు జూపాక శ్రీనివాస్, తోకల రమేష్ ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుమ్మడి వెంకన్న, ఆడెపు శంకర్ ,భూషవేణి కష్ణ, బి. ప్రసన్న కుమార్, తీగుట్ల రాములు, నస్పూరి లక్ష్మి, ఆలకుంట ఎల్లయ్య, ఇనుగాల రాజేశ్వర్, ఎమ్.వాసుదేవరెడ్డి, మెతుకు వెంకటేశం, ఏ.సారయ్య, పి.రాజేందర్ తదితరులున్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

'కాంట్రాక్ట్ కార్మికులందరికీ కోల్ ఇండియా వేతనాలు చెల్లించాలి'

నవతెలంగాణ - గోదావరిఖని


మాట్లాడుతున్న నాయకులు

పీసీ పటేల్ ప్రైవేట్ ఓబీ కంపెనీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ కోల్ ఇండియా వేతనాలు చెల్లించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచ్ కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షుడు అబ్దుల్ కరీం డిమాండ్ చేశారు. ఆర్జీ-1 బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి ప్రైవేట్ ఓబి పిసి పటేల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కలిసి బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులు చాలీచాలని వేతనాలతో పనులు చేస్తున్నారని, పిసి పటేల్ యజమాన్యం కార్మికుల శ్రమను ఆర్థికంగా దోపిడీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో సుందిళ్ల గట్టయ్య, గోపు శ్రీకాంత్, రామగిరి రాజనర్సు, బోగిరి సమ్మయ్య, వీరబోయిన మోహన్‌రాజు, మేకల సంపత్ కుమార్, అన్నం సందీప్, తదితరులున్నారు.

గ్రంథాలయం నిర్మాణానికి స్థలం కేటాయింపు

నవతెలంగాణ - ముస్తాబాద్


గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్

మండల కేంద్రంలో గ్రంథాలయ నిర్మాణం కోసం ఐదు గుంటల స్థలం కేటాయించినట్లు సర్పంచ్ సుమతి తెలిపారు. బుధవారం గ్రామసభ నిర్వహించగా గ్రంథాలయానికి సొంత భవనం లేక యువతీ యువకులు ఇబ్బంది పడుతున్నారని మండల కో ఆప్షన్ షాదుల్ పాష గ్రామసభ తెలిపారు. ముస్తాబాద్‌లో రెవెన్యూ ఆఫీస్ దగ్గర గతంలో ప్లాట్లు వేశారని ఆ వెంచర్ వారు స్థలంలో గ్రామపంచాయతీకి కేటాయించారని ఆ స్థలమునే గ్రంథాలయానికి కేటాయించినట్లు సర్పంచ్ తెలిపారు. పోతుగల్ రోడ్‌లోని బుడగజంగాలు నివాసం ఉన్న స్థలాలలో మౌలిక వసతులు కల్పించాలని కాలనీవాసులు కోరారు. ఇండ్ల అనుమతులు ఇచ్చేటప్పుడు రోడ్డుకు సెట్‌బ్యాక్ జరుగుతున్నారా లేదా విషయాన్ని గమనించి అనుమతులు ఇవ్వాలని వార్డు సభ్యుడు బుర్ర రాములు, ఉపేందర్‌గౌడ్ కోరారు. కార్యక్రమంలో ఈవో రాజు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటం దహనానికి కాంగ్రెస్ నాయకుల యత్నం

అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ - తంగళ్ళపల్లి



వరంగల్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ నేత పవన్ కుమార్‌పై బీఆర్ఎస్ నేతలు దాడిచేశారని నిరసిస్తూ మండల కేంద్రంలో బుధవారం యూత్ కాంగ్రెస్ నేతలు సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని దహనం చేసేందుకు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు. పోలీసుస్టేషన్‌లో నాయకులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ పరామర్శించి మాట్లాడారు. ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల నాయకులపై బీఆర్ఎస్ నాయకులు గూండాల్ల దాడులు చేస్తున్నారని ఆరోపించారు. అరెస్ట్ అయిన వారిలో శ్రీకాంత్, పర్శరాములు, రవి, రాజు, భూపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

'ప్రభుత్వ తీరు ఎమ్మెల్యే సాయన్నకే కాదు బహుజన వాదులు అందరికీ అవమానం'



సమావేశంలో పాల్గొన్న బిఎస్పీ నాయకులు

నవతెలంగాణ - సిరిసిల్ల

కంటోన్మెంట్ ఎమ్మెల్యే జీ.సాయన్నకు రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంతిమ కార్యక్రమం నిర్వహించకపోవడం పట్ల బహుజన సమాజ్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ అవమానం జ్ఞాని సాయన్నకు మాత్రమే కాదని తెలంగాణ రాష్ట్ర బహుజన వర్గాల అందరికీ జరిగిన అవమానమని అన్నారు. బుధవారం బహుజన సమాజ్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అత్యవసర సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు వరదవెల్ల స్వామి గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జి మేకల మునిందర్ మాట్లాడారు. దళిత, బహుజనులను కేసీఆర్ ప్రభుత్వం అవమానపరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు లింగంపల్లి మధూకర్, బొడ్డు మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కు ప్రజాదరణ ఓర్వలేక దాడులు'


అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - సిరిసిల్ల

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి చేస్తున్న పాదయాత్రకు ప్రజాధరణను ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ దాడులు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో బుధవారం నిరసన తెలిపి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. నాయకులు సంగీతం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, నాగుల సత్యనారాయణ, కాముని వనిత, తదితరులు పాల్గొన్నారు.

డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్‌లు పొందాలి

నవతెలంగాణ - గోదావరిఖని

ఫిబ్రవరి 28లోపు వ్యాపార సంస్థలన్నీ డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పొందాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ బి. సుమన్ రావు తెలిపారు. నూతన విధానం ప్రకారం డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పొందడానికి ఆన్ లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని వ్యాపారులకు ఇదివరకే అవగాహన కల్పించామని ఆయన తెలిపారు.

ఎల్ఓసి అందజేత



నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండల కేంద్రానికి చెందిన దోనపాటి వరలక్ష్మికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.లక్షా 50వేల ఎల్ఓసీని తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యుడు ఆనంద్ బుధవారం అందజేశారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, వోరగంటి యువసేన నాయకులు ఉన్నారు.

మండలి డిప్యూటీ చైర్మన్‌కు జూడో సంఘం ప్రధాన కార్యదర్శి శుభాకాంక్షలు



నవతెలంగాణ - సుల్తానాబాద్ : తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా నియామకమైన జూడో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాష్‌ను హైదరాబాద్‌లో జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమొక్కను అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు జూడో అకాడమీ కేటాయించాలని కోరారు. ఆయనవెంట రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి ఉన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ - గోదావరిఖని : రామగుండం కార్పొరేషన్ 47వ డివిజన్ అడ్డగుంటపల్లిలో పట్టణ ప్రగతి నిధులు సుమారు 40లక్షల రూపాయల చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులను కార్పొరేటర్ మేకల సదానందం బుధవారం పరిశీలించారు. వచ్చే ఎండాకాలంలోపు సాధ్యమైనంతవరకు పనులు మొత్తం పూర్తి చేయాలని, నాణ్యతతో కూడిన పని చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో మోహిత్, కాంట్రాక్టర్లు సదానందం, బొమ్మిదేని సురేష్, చేగొండ రమేష్ ఉన్నారు.

పోటీ పరీక్షలకు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి ఎంపీ బోర్లకొండ వెంకటేష్ నేత

నవతెలంగాణ- పెద్దపల్లి

వివిధ ఉద్యోగాలకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత సూచించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఆహ్వానం మేరకు జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన్ని పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పెద్దపల్లి లైబ్రరీ సెక్రటరీ సరిత, తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో పనిచేసేందుకు ఆసక్తి, అర్హత గలవారు పేర్లు నమోదు చేసుకోవాలి

జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

నవతెలంగాణ - పెద్దపల్లి

విదేశాల్లో పని చేయడానికి ఆసక్తి, అర్హత గల వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, హంగేరీ, రొమేనియా, కెనడా, జర్మనీ, జపాన్, యూకే వంటి వివిధ దేశాలలో ప్రభుత్వ, ప్రైవేటు రిజిస్టర్ ఏజెన్సీలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకొన్నదని, నైపుణ్యం కలిగిన కార్మికులకు, ప్రత్యేకంగా ఫిట్టర్లు, ఎలక్ట్రిషన్లు జెసిబి డ్రైవర్లు, మెకానికల్ సూపర్వైజర్లు, వెల్డర్‌లను రిక్రూట్మెంట్ చేయడంలో సహాయం అందిస్తామని, ఆసక్తి గల అభ్యర్థులు వెబ్సైట్‌లో గాని, మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవాలని, లేదా తమ రెజ్యూంను hrm-tomcom-letf@telangana.gov.in మెయిల్ చేయాలని, ఇతర వివరాలుకు టామ్ కామ్ హెచ్ ఆర్ మేనేజర్ సెల్ నెంబర్ 9100798204, 9951909863, 8328602231 ద్వారా, మరిన్ని వివరాల కోసం www.tomcom.telangana.gov.in సందర్శించాలని సూచించారు.

ట్యూటర్ పోస్టులకు దరఖాస్తులు సమర్పించాలి

రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్

నవతెలంగాణ - పెద్దపల్లి

జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం రామగుండం వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 14 ట్యూటర్ పోస్టులకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు ఫిబ్రవరి 23 నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, అర్హత గల అభ్యర్థులు మార్చ్ 15లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ ప్రకటనలో తెలిపారు. రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 4 అనాటమీ, 2 ఫిజియాలజి, 3 బయో కెమిస్ట్రీ, 2 ఫార్మకాలజీ, 3 ఫోరెన్సిక్ మెడిసిన్ ట్యూటర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు, ఎమ్మెస్సీ మెడికల్ అర్హత గల అభ్యర్థులు విద్యార్హతలు, కుల సర్టిఫికెట్, 1 నుంచి 10వ తరగతి స్టడీ సర్టిఫికెట్ ఒక జత జిరాక్స్ తో పాటు, ఒరిజినల్ డాక్యుమెంట్‌లతో దరఖాస్తును రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని, ఇతర వివరాలను జిల్లా వెబ్‌సైట్ www.peddapalli.telangana.gov.in, www.gmcramagundam.inలో ప్రదర్శించినట్టు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎర్ర శ్రావణ్

నవతెలంగాణ - వేములవాడ

కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎర్ర శ్రావణ్‌ను నియమిస్తూ బుధవారం డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ నియమించినందుకు ఆది శ్రీనివాస్, సాగరం వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపాడు.


శ్రావణ్ ను సన్మానిస్తున్న ఆది శ్రీనివాస్, నాయకులు

విధులు బహిష్కరించిన న్యాయవాదులు


కోర్ట్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

నవతెలంగాణ - వేములవాడ

రంగారెడ్డి బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది నారపాక సురేందర్‌పై జరిపిన దాడిని ఖండిస్తూ బుధవారం వేములవాడ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులందరూ కోర్టు విధులు బహిష్కరించారు. కార్యక్రమంలో వేములవాడ బార్ సోసియేషన్ అధ్యక్షుడు వేముల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి, ఏజీపీ గుడిసె సదానందం, సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమలగౌడ్, నాగుల సత్యనారాయణ, పిట్టల మనోహర్, చర్ల ఆనంద్ కుమార్, పెంట రాజు, విద్యాసాగర్‌రావు, అయిల్నేని కిషోర్ రావు, సంటి సుజీవన్, కొడిమ్యాల పురుషోత్తం పిల్లి మధు, కందుల క్రాంతి, బొడ్డు గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాజన్నపేట గ్రామంలో హైమాస్ట్ లైట్ ప్రారంభం



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామ యాదవ కాలనీలో హైమాస్ట్ లైట్‌ను ఎంపీపీ పిల్లి రేణుకాకిషన్, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సర్పంచ్ ముక్క శంకర్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుళ్లపెల్లి నర్సింహారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు జబ్బార్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కల్లూరి వెంకటరమణరెడ్డి, వార్డు సభ్యుడు సుధాకర్‌రెడ్డి, యాదవ కాలనీ ప్రతినిధులు పెంజర్ల ఎల్లయ్య యాదవ్, వట్టిల సాహెబ్ యాదవ్ పాల్గొన్నారు.

ఏఐసిసి సభ్యుడిగా ఎంపికైన పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ఏఐసిసి సభ్యునిగా నియమితులైన సందర్భంగా బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీంనగర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని ఆయన గృహంలో పొన్నం ప్రభాకర్‌ను శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్యతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు చెన్ని బాబు, గుండాటి రామ్‌రెడ్డి, కొత్తపల్లి దేవయ్య ఉన్నారు.